# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 23 జూలై 2023
SUNDAY, JULY 23, 2023

BHADRADRI KOTHAGUDEM

పేజీలు : 12
PAGES


## తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- సంక్షేమ పథకాలకు అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరణ
- అందుకే బీఆర్ఎస్‌లోకి వలసలు
- ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు
- చర్లకు చెందిన 20 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక


సారపాక: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ రేగా

8

# పల్లెల్లో పబ్లిక్ లైబ్రరీలు

- ప్రతి పంచాయతీలో ఏర్పాటుకు శ్రీకారం
- ఖమ్మం జిల్లాలో 18 చోట్ల ప్రారంభం
- ఒక్కో లైబ్రరీకి రూ.1.50 లక్షల వ్యయం
- ఉద్యోగులు, విద్యార్థులకు ఉపయోగం
- 'పౌర పఠన మందిరం'గా నామకరణం


కాకర్లపల్లిలో పౌరపఠన మందిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు (ఫైల్)


పెనుబల్లి మండలం అడవిమల్లెలలోని పౌరపఠన మందిరం

పుస్తక పఠనం.. పేపర్ రీడింగ్ మనలో విషయ పరిజ్ఞానాన్ని పెంచుతాయి.. సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తాయి.. సరికొత్త సంగతులను బోధపరుస్తాయి.. మస్తిష్కానికి పదును పెడతాయి.. విజ్ఞాన వీచికలను తోడ్కొని వస్తాయి.. అయితే ఇప్పుడు చేతిలో మొబైల్ ఉండగా ఇంకా 'పఠనం ఏంటండీ..?' అంటారా..? అది నిజమే కావొచ్చు.. కానీ పల్లెసీమల్లో వార్త పత్రికలు చదవడం ఎంతో మందికి ఆసక్తి.. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి కరెంట్ అఫైర్స్ తెలుసుకోవడం ఎంతో ముఖ్యం.. వారందరి కోసం రాష్ట్ర ప్రభుత్వం పల్లెల్లో 'పబ్లిక్ లైబ్రరీలు' ఏర్పాటు చేస్తున్నది. ఇప్పటికే ఖమ్మం జిల్లావ్యాప్తంగా 18 చోట్ల లైబ్రరీలు ప్రారంభమయ్యాయి. ఒక్కో లైబ్రరీ నిర్వహణకు సర్కార్ నెలకు రూ.2 వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్నది. - సత్తుపల్లి, జూలై 22


మాట్లాడుతున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ, చిత్రంలో మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత

# వరదలపై అప్రమత్తంగా ఉండాలి

- వరద ముప్పు ఇంకా తొలగలేదు..
- ప్రజలను ముంపు నుంచి కాపాడుకోవాలి
- రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- సారపాక ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో ప్రభుత్వాధికారులతో సమీక్ష
- హాజరైన మహబూబాబాద్ ఎంపీ కవిత

'గోదావరి వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. సీఎం కేసీఆర్ ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను సమీక్షిస్తున్నారు.. ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవాలి.. ప్రస్తుతానికి వరద తగ్గితే పూర్తిగా ముప్పు తప్పినట్లు కాదు.. మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నది.. ఎగువన కురిసే వర్షాలకు మళ్లీ ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నది.. యంత్రాంగం సమర్థంగా పనిచేసి వరద విపత్తును ఎదుర్కోవాలి..' అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సారపాక ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో శనివారం ఎంపీ మాలోత్ కవితతో కలిసి వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, కేటీపీఎస్, నవభారత్ కర్మాగారాల రెస్క్యూ టీంలను రంగంలోకి దించామని, ప్రజలెవరూ అధైర్యపడొద్దని.. సర్కార్ అండగా నిలుస్తుందని అన్నారు. – భద్రాచలం, జూలై 22

మధ్య పేజీలో..

## తగ్గుతూ.. పెరుగుతూ..

- భద్రాచలం వద్ద దోబూచులాడుతున్న గోదావరి
- శనివారం రాత్రి 8 గంటలకు 41.01 అడుగుల వద్ద ప్రవాహం
- మరికొంత పెరిగితే మళ్లీ మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే ఛాన్స్


భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం

## ప్రతిఒక్కరికీ లైసెన్స్ అందించడమే లక్ష్యం

- నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ఒక డ్రైవింగ్ లైసెన్స్ అనేక అవసరాలకు గుర్తింపు కార్డు
- ఎల్ఎల్ఆర్‌ల పంపిణీలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

8


యువకుడికి లెర్నింగ్ లైసెన్స్ అందజేస్తున్న మంత్రి పువ్వాడ